
# సెంటిమెంట్

సి.డి.యస్. రామయ్య




జ్యోతి యింటి మెట్లెక్కబోతూ, తన ముంజేతివాచీని ఒక్కసారి చూసుకుంది. పావుతక్కువ, అయిదయింది. తను రావడంలో ఆలస్యమేం జరగలేదని నిర్ధారణ చేసుకుని, లోపలికి వెళ్ళింది. పురుషోత్తంగారు వడివాకిలిలో వాలుకుర్చీలో కూర్చుని దినపత్రిక చూస్తున్నారు. ఆయన పత్రికలో లీనమైతే — చుట్టూరా సంగతి లెక్కలోకిరాదు.

ఆయన ముఖంనుండి పత్రికను కాస్త తొలగించి, చిలిపిగా ఆయన కళ్ళలోకి చూసింది జ్యోతి.

“వచ్చావా, జ్యోతి!...లోపలికి వెళ్ళి పనులు చూసుకోతల్లీ!” అన్నాడు పురుషోత్తంగారు బుజ్జగింపుగా!

తను కాలేజినుండి రావడం ఆలస్యం అయిందని, ఆయన కోప్పడతాడేమోనని అనుకున్న జ్యోతికి— ఆయన బుజ్జగింపు కొంత వూరటను కలిగించింది. గోముగా తలూపి, లోపలికి నడిచింది.

ఆరింటికి రానున్న పెళ్ళిచూపులవాళ్ళ ఎదుట ప్రదర్శించేందుకు లక్ష్మిని అలంకరిస్తోంది సుందరమ్మ. ఆమె పురుషోత్తంగారి వదినగారు. ముత్తైదువతనంతో గంభీరంగా వుంటుంది. పురుషోత్తంగారి భార్య 'పోయాక'—ఆయన పిల్లలు— లక్ష్మి, జ్యోతిల బాగోగులను ఆమెగారే అప్పడప్పుడూ చూస్తూంటారు. ఆమెగారి భర్త—అంటే పురుషోత్తం అన్నగారు— మరోగదిలో కూర్చొని, రేడియో వింటున్నారు.

“పెద్దమ్మా! అక్క 'చూపుల ప్రదర్శన'లో నేను చేయగలిగింది ఇంకేమైనా వుందా?” అని అడిగింది జ్యోతి — ఆమె కురుల్లో కొంత పూలసరాన్ని తురుముతూ.

“శుభం అని జరిగేవరకూ — నువ్వు కాస్త అల్లరిచేయకుండా వుంటే—అదేచాలు, తల్లీ!” అని మందలించినట్లు అంది సుందరమ్మ.

ఆ మాటలకు లక్ష్మి నవ్వింది. ఆ నవ్వు వినగానే, జ్యోతికి అణుకనిండిన కోపం పొంగుకొచ్చింది. చివ్వున లక్ష్మి ముందుకు వచ్చి—ఆమె ముఖంలోకి మరామరా చూడబోయింది. కాని, పెళ్ళిచూపుల కారణంగా ఆమె ముఖంలో కనిపించే వింతశోభను కొన్ని క్షణాలవరకూ కళ్ళార్పకుండా చూసి— నవ్వుతూ ఆమె బుగ్గను ముద్దెట్టుకుని, తుర్రున బయటికి పరుగుతీసింది జ్యోతి.

ఆరుగంటల ప్రాంతంలో పెళ్ళిచూపుల వాళ్ళు వచ్చారు. వరుడు కాదలచిన యువకుడు—సీతారాం, అతని తల్లిదండ్రులు, మరో దూరపు బంధువొకాయన— ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. వాళ్ళను పురుషోత్తంగారు, ఆయన అన్నగారూ

ఆహ్వానించి, గౌరవించారు. సుందరమ్మ దగ్గరుండి అన్ని పనులూ చేయిస్తోంది- జ్యోతిచేత. పరిచయాలూ, వాకబులూ అంతా ఓ విధంగా ముగిశాక, చూపులకి లక్ష్మిని తీసుకొచ్చింది జ్యోతి. ఏదో భయంతోను, సిగ్గుతోనూ కెంపులు తిరిగిన లక్ష్మి ముఖాన్ని తదేకంగా చూస్తూ కూర్చున్నాడు సీతారాం.

పలకరింపులూ, అడగటాలూ, చెప్పటాలూ సవ్యంగా జరిగిపోయిన పిదప, లక్ష్మిని లోపలికి తీసుకెళ్ళింది సుందరమ్మ. అంతవరకూ మంచిపాపలా వున్న జ్యోతికి - ఎందుకో మనస్సు ఉండబట్టలేకపోయింది. "క్షమించాలి!..." అంటూ సీతారాం, వాళ్ళతాలూకు మనుష్యుల యెదుటకు వచ్చి నిలబడింది.

పురుషోత్తంగారు, తన కుమార్తె జ్యోతి, అల్లరితో- ఏం గొడవ తెచ్చిపెడుతుందోనని కంగారు పడ్డారు.

"నాకు తెలిసిన రెండు మాటలేవో చెప్పాలనుకుంటున్నాను. దయచేసి, అనుమతించగలరా?" అంటూ సీతారాం ముఖంలోకి సూటిగా చూసి ప్రశ్నించింది జ్యోతి.

సీతారాం తన తల్లిదండ్రులవేపు ఒకసారి చూశాడు. వాళ్ళు మొదట ఆశ్చర్యపోయినా, తేప్పరిల్లుకుని- "దానికేం తల్లీ! అడుగు!" అన్నారు సీతారాం తండ్రిగారు.

"జ్యోతీ!" అనే మందలింపు కేక- పురుషోత్తంగారి నుండి వినిపించిందామెకు. జ్యోతి ఒక్కసారి తండ్రివేపు చూసింది. ఆయన ముఖంలో కోపం రంగులు రంగరించుకుని వున్నాయి.

"అమ్మాయేదో అడగాలని, చెప్పాలని ఉబలాట పడుతోంది! చెప్పనివ్వండి, పురుషోత్తంగారూ!" అన్నాడు వియ్యంకుడు.

జ్యోతి క్షణంసేపు మౌనం వహించి, "నే వింతగా చొరవ తీసుకుంటున్నందుకు అందరూ నన్ను క్షమించండి! కాని, కొన్ని సమస్యలు- పెళ్ళి జరిగాక అందర్నీ ఇబ్బంది పెట్టవచ్చు. అలా జరగకూడదనే ఆశయంతోనే కొన్ని విషయాలు మీకు చెప్ప దలుచుకున్నాను. బహుశ మీకు కొంత తెలిసి వుండవచ్చు అనుకుంటాను." అంది వినయంగా.

ఆమె ఏ విషయం గురించి మాట్లాడు తోందో- వచ్చిన యువకుడికిగానీ, అతని తల్లిదండ్రులకుగానీ తెలుసుండకపోవచ్చు. అందువల్ల, 'ఏ విషయం గురించి?' అని ప్రశ్నించాడు సీతారాం.

"మా అమ్మ విషయం!" అని సూటిగా జవాబిచ్చింది జ్యోతి.

"మీ అమ్మ 'పోయింది' అన్న విషయం మాకు తెలుసు జ్యోతీ!" అన్నారు సీతారాం నాన్నగారు.

జ్యోతి పెదిమల మధ్య చిరునవ్వు మెదిలింది.

"ఆ 'పోయింది' అన్న పదానికి ఎన్నో అర్థాలుంటాయని మీకు తెలిసి వుండవచ్చు గదా! ఆ విషయం గురించి పూర్తి నిజాన్ని మీకు చెప్పాలనేదే నా ఆశయం. ఎందుకంటే, దాపరికంతో జరిపించిన పెళ్ళిళ్ళు తర్వాత కాలంలో ఏ దారిన పడతాయో అందరికీ తెలుసు."

"ఇందులో దాపరికమేముందని?"


"చెప్పక పోవడం దాపరికమే అవుతుంది గాబట్టి, చెప్పదలుచుకున్నాను. మా అమ్మ- మా అక్కనూ, నన్ను నవమాసాలు మోసి కన్నమాట వాస్తవమే! కాని, నాకు మూడో యేట- మమ్మల్ని, నాన్నను విడిచి ఎటో వెళ్ళిపోయింది. నేము పెరిగి పెద్దవాళ్ళమైనా, మా మటుకు ఆమె చనిపోయినట్లే భావిస్తున్నాను. ఆమె చేసిన ఆ 'నేరం' మా జీవితాలకు 'మచ్చ'గా పరిణమిస్తుందనే భావన ఏర్పరచడం తప్పుకాకపోయినా- దాన్ని దాచి, ఎదుటివారిని మభ్యపెట్టి- పెళ్ళిళ్ళు చేసుకోవాలనే దురాశ మాకు లేదు. మా చిన్నతనంలోనే మా అమ్మ చనిపోయినట్లు మేము నిర్ణయించుకొన్నాం. ఒకవేళ- ఆమె చేసిన నేరం మా జీవితాలకూ వర్తించవలసిందేనని అనుకుని- ఆ 'మచ్చ' మాకు రుద్దగలిగితే...," జ్యోతికి ఆపైన మాటలు పెగల్లేదు. దుఃఖం పెల్లుబికింది.

సీతారాం తండ్రిగారు కూర్చున్నచోటు నుండి లేచి వచ్చి, జ్యోతి తలను గారాబంగా నిమిరాడు

"మీ విషయం అంతా నాకు తెలుసమ్మా తల్లీ! ఏడవకు! నేనూ పిల్లల్ని కన్నవాణ్ణే! ఇందులో మీ తప్పేం లేదని మాకు మాత్రం తెలియదా?" అన్నారాయన. ఆ తర్వాత, తమ కుమారుడికి లక్ష్మి నచ్చిందనీ, మిగతా వ్యవహారాలు మాట్లాడుకుని, ముహూర్తం నిశ్చయం చేయవలసిందనీ పురుషోత్తంగారికి చెప్పారు.

జ్యోతి మనస్సు సంతృప్తితో నిండిపోయింది. ఉత్సాహంగా లక్ష్మి దగ్గరకు వెళ్ళింది చెప్పడానికి. లక్ష్మి గోడకి చేరగిలబడి- విచారిస్తోంది. తన ప్రవర్తన ఆమెకు బాధ కలిగించిందని వూహించిన జ్యోతి - "అక్కా! నేనేమైనా తప్పుగా ప్రవర్తించి వుంటే, నన్ను క్షమించక్కా!" అని ప్రాధేయపడింది.

జ్యోతిని ఆప్యాయంగా కౌగిలించుకుంది లక్ష్మి- "లేదు జ్యోతీ!... నువ్వు నాకంటే చిన్నదానివైనా - నీ ముందుచూపు ఎంత మేలు జరిపించగలదో తెలుసుకున్నానమ్మా!" అంది.



## పాస్ గ్యారంటీ

ఫెయిలయిన ఫీజు వాపసు


డైరక్టు B.A., B.,Com., ఆంధ్రా యూనివర్శిటీ


హాస్టలు/హోరల్ కోచింగ్ కలదు తెలుగు/ఇంగ్లీషు మీడియం కలదు.

వివరములకు Rs. 3/- M.O. చేయండి.

H.O. విజయా ట్యుటోరియల్ కాలేజి,

గూడూరు, నెల్లూరు జిల్లా * బ్రాంచి 14/27A కమలానగర్, అనంతపూర్.


# సెంటిమెంట్

ఇద్దరూ ఒకరి నొకరు ఓదార్చుకుని ఆఖరికి నవ్వుకున్నారు.

* * *

పెళ్ళిపీటలపై కూర్చున్న కొత్తదంపతుల్ని కళ్ళార్పకుండా చూస్తూ నిలబడ్డారు పురుషోత్తంగారు. అప్పుడప్పుడూ, తన తండ్రికేసి చూసి—సంతృప్తి, ఆనందంతో ముసిముసినవ్వులు నవ్వుతోంది లక్ష్మి. తన కంటూ నియమితమైన బాధ్యతాయుత కర్తవ్యాలను చేయబోతూ — తరుచూ అల్లరిగా—అటూ ఇటూ తిరుగుతూ గొడవ చేస్తున్న జ్యోతి మాటలు—మంగళ వాయిద్యాల చప్పుడులో లీనమైపోతున్నాయి.

నిండు ముత్తయిదువలా ప్రత్యక్షమయ్యే లక్ష్మి ముఖం చూస్తున్నంతసేపు, పురుషోత్తంగారికి ఏవో పాత జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయి. అలాగే తనూ, తన ప్రక్క సుశీల కూర్చుని వైభవంగా పెళ్ళి చేసుకున్నారు. సుశీల తనకు సమమైన అందచందాలు గలది అని చెప్పడంకంటే — విప్పారెయ్య నిక్కమైనదని చెప్పవచ్చు. సన్నటి శరీరం, పరిమిత శరీరావయవాలు గలిగి, అచ్చం సినిమా తారలా వుండేది. చేతల్లోనూ, మాటల్లోనూ చలాకీతనమూ వుండేది. అయినా ఏనాడూ సంసార విషయంగా తన మాటకు అడ్డుచెప్పేదికాదు. ఆమె అనునయం పొందిన తర్వాత, తన అదృష్టానికి తల్చుకుని గర్వపడిన రోజులు కూడా లేకపోలేదు. సుశీలతో గడిపిన అయిదు సంవత్సరాల జీవితంలోనూ — అయిదు యుగాల సార్థకత అనుభవించినట్లు వూహించేవాడు. ఆ కాలంలోనే లక్ష్మి, జ్యోతిలను మోసి, కని, పెంచింది సుశీల.

కాని, పూత మెరుగులో పెల్లుబికిన సుశీల అనురాగ బంధాలు— కేవలం వివాహ బంధం పేరిట బలవంతంగా యేర్పడ్డవేనని, ఆ తర్వాతగానీ తెలియరాలేదు. ఆమె మనస్సులోని ఆశయాల తరంగాలు — ఒక రోజు ఆమెను తిటువైపుగానో లాక్కుపోయాయి. తననూ, పిల్లల్నీ కూడా లెక్క చెయ్యకుండా— ఇల్లు విడిచి వెళ్ళిపోయింది.

తన భార్య చేసిన అఘాయిత్యానికి తను కారకుడు కాకపోయినా, లోకం తనను చూసి పరిహసించింది. పిల్లల్ని పెంచడంలో వాటి

నన్నిటినీ సహించాడు తను. వీలాగో రోజులు సంవత్సరాలు గడిచిపోయాయి. ఎగిరిపోయిన చిలుక, ఎక్కడో మరో రూపం ధరించి వుందని కొందరు అతని దృష్టికి తీసుకు వచ్చినా— తను ఏవిధంగానూ ఆరాటపడకుండా ఈనాటికి లక్ష్మికి పెండ్లి చేయగలుగుతున్నాడు— కాని, వివాహ బంధంలో ఏర్పడ్డ కోత— తనను తరచూ బాధ పెడుతూనే వుంది

'భగవాన్! ఈ కఠోరమైన కోతను లోకంలో మరెవ్వరికి కలగనీయకు!' అని లోలోన కుమిలిపోయారు పురుషోత్తంగారు.

నిర్ణీత వేళలో లక్ష్మి మెడలో మంగళ సూత్రధారణ శుభంగా జరిగిపోయింది. తన చేతనున్న అక్షింతలు నూతన దంపతులపై చల్లి, మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు పురుషోత్తంగారు. ఆయన కళ్ల వెంబడి ఆనంద బాష్పాలు రాలాయి!

అదే సమయంలో పెళ్లి వాకిట ముందుగా వీధి ముంగిట ఒక అందమైన కారు ఒకటి వచ్చి ఆగింది. అందులో నుండి ఖరీదైన బట్టలు ధరించి, కళ్లకు చలవ అద్దాలు తొడుక్కున్న ఒక యువతి దిగింది. ఆమెను చూడగానే—చుట్టూ నిలబడివున్న వారిలో కొందరు— "సినిమా తార—సుహాసినీదేవి!" అంటూ గుసగుసలాడుకున్నారు. మరి కొందరు ఆమె చుట్టూరా మూగి, ఏదో వింత వస్తువును చూసినట్టు చూడసాగారు.

సుహాసినీదేవికి నడివయస్సు వుంటుంది. మెరుగులు దిద్దిన ముఖం అందంగానూ, గంభీరంగానూ వుంది. ముడిగా అరబోసుకున్న కురుల వెనుక రెండు గులాబీపూలు వున్నాయి. ఖరీదైన చీర కట్టుకుంది. చేతిలో హేండ్ బ్యాగ్ వుంది. ఆమె కారు నుంచి దిగి, చుట్టూరా కలయ చూసి, తేలికగా చిరునవ్వు నవ్వింది. ముందుకొస్తున్న జనాన్ని "ప్లీజ్! కాస్త దారి ఇవ్వండి!" అంటూ పెళ్లి వాకిటవేపు బయలుదేరింది.

వీధి ముంగిట కనిపించిన అలజడిని గుర్తించిన పెళ్లి జనం వారు ఆవేపు తిరిగి చూశారు— పురుషోత్తంగారితో సహా! సుహాసినీదేవి వేపు చూపిన ఆయనకు— ఆమెను గుర్తించడానికి ఆట్టే సేపు పట్టలేదు. ఆతురత, ఆందోళన, అనుమానం— ఇలాంటివి ఆయనను కలవర పెట్టసాగాయి. నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ వచ్చి, వాకిలిముందు నిల్చారు.

కళ్లద్దాలు చేతికి తీసుకుని, పురుషోత్తంగారి ముఖంలోకి— కొన్ని క్షణాలవరకు కళ్లార్పకుండా చూస్తూ నిలబడిపోయింది సుహాసినీదేవి.

ఆయన పలకరించలేదు. ఆయన పలకరిస్తారని ఆమె కూడా ఎదురు చూసినట్టు లేదు. ఇద్దరిమధ్యా కొన్నిక్షణాలు నిశ్శబ్దం!

"ఎవరు వచ్చారు, నాన్నా?" అని ప్రశ్నిస్తూ లోపలినుండి జ్యోతి విసురుగా వచ్చి— అవతల నిలబడ్డ సుహాసినీదేవిని ఒక్కసారి ఆపాదమస్తకం పరిశీలించింది.

ఆమె కూడా— ఆశ్చర్యంగా జ్యోతివేపు కళ్లార్పకుండా చూసింది. ఆమె కన్నుల్లో నీళ్లు గిర్రున తిరిగాయి.

"మీరు?..." అని సందేహాస్పదంగా తడబడింది జ్యోతి!

"అదేమిటి, జ్యోతి! ఈమె ప్రఖ్యాత సినిమాతార సుహాసినీదేవిగారు... సినిమాల్లో చూసే వుంటావు!" అని సమాధానమిచ్చారెవరో!

"ఏ సినిమా తారకూ మేము ఆహ్వానం పంపలేదే!" అని హేళనగా జవాబిచ్చిన జ్యోతి తన తండ్రివేపు ప్రశ్నార్థంగా చూసింది.

పురుషోత్తంగారు ముఖం పక్కకు తిప్పుకున్నారు.

సుహాసినీదేవి కొన్ని క్షణాలు మౌనం వహించిన తర్వాత, "నిజమే, తల్లీ! కాని, దారినపోతూ— ఇక్కడ... జరుగుతున్న... పెళ్లికి, ఈ పెళ్లి ని...సరదాగా...చూడాలని ఆశపడి వచ్చాను..." అని కంపిత కంఠంతో అంది. ఆమె ఎన్నో సినిమాల్లో విషాదం ప్రదర్శించవలసినప్పుడు— ఇలాగే అనేది. కాని, ఈ రోజు నిజంగానే అంటున్నదనీ, నటన ప్రదర్శించడంలేదనీ— అక్కడున్న వారిలో ఏ కొద్దిమందికో— ముఖ్యంగా పురుషోత్తంగారికి— తెలుసు!

జీవితంలో డబ్బే ప్రాణమనుకున్న మేనకకు హరికృష్ణ రాకతో ప్రేమద్వైతం ఉదయించింది.
డబ్బుకు ప్రేమకు అనాదిగా జరుగుతున్న ఈ సంఘర్షణకు అద్దం పట్టిన డైరెక్టు నవల—

శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి

నీరాజనం

వెల: రూ. 15/-
ఆగస్టు 30 విడుదల

అన్ని షాపుల్లోనూ దొరుకుతుంది.
లేదా ఒక రూపాయి తక్కించి M.O. చేయండి. ఆ రూపాయికి V.P. పంపుతాము.

క్వాలిటీ పబ్లిషర్స్ రామమందిరం వీధి, విజయవాడ-520002

మంచి
* కవిత్వం
* విమర్శ
* కథలు
చదవాలంటే
భారతి

తెలుగు పుస్తకములు

| | |
|---|---|
| దేవ ఆరాధనలు | రు.15 |
| వివిధ సాధన రహస్యాలు | రు.10 |
| మంచిమంచి హాస్యకథలు | రు. 9 |
| దాంపత్య రహస్యాలు | రు.10 |
| కామ సూత్రాలు | రు.10 |
| ప్రకృతివైద్యము (అన్నిరోగములకు) | రు.16 |
| గర్భనిరోధ మార్గాలు (బొమ్మలతో) | రు.10 |
| స్వప్నవివరాలు (గూఢ అర్థాలతో) | రు. 9 |
| సంపాదన మార్గాలు (చిన్న పరిశ్రమలు) | రు.10 |
| 500 రోగములు నివారణకు మందులు | రు.30 |

* పుస్తకములకు పోస్టేజి ఉచితం
అడ్వాన్సు రు.2.00 పంపిన వారికి VPP పంపబడును.
ఉషా బుక్ సెంటర్
గాంధీనగరం, తాడేపల్లిగూడెం-1 A.P

బ్యాంకింగ్ సర్వీస్
రిక్రూట్‌మెంట్ బోర్డు

పై రిక్రూట్‌మెంట్ బోర్డు వారు జాతీయం చేయబడిన 14 బ్యాంకులలో సుమారు 2,694 క్లర్కు పోస్టులను భర్తీ చేయుటకు త్వరలో పరీక్ష నిర్వహించ నున్నారు.

పై పరీక్ష కనుగుణంగా, నమూనా ప్రశ్నా పత్రములు ననుసరించి వ్రాయ బడిన ఈ క్రింది పుస్తకము చదివి మీ ధ్యేయమును సాధించండి.

"BANK COMPETION EXAMS"
for Clerical Cadre
By Dr. S. Lakshmi Narayana
M.A., Ph.D.

ఈ పుస్తకములోని విషయ సూచిక :
జనరల్ నాలెడ్జి జనరల్ ఇంగ్లీషు
Intelligence&Psychological Tests, Arithmetic, Essays & Latter-Writing

ధర : 12-00 రూ॥లు
అన్ని పుస్తకముల షాపులలో దొరుకును.
లేదా వ్రాయండి :
డి. బోస్ & బ్రదర్స్,
3-3-858 కాచిగూడ,
ఆర్యసమాజ్ మందిర్ ఎదుట,
హైదరాబాదు 500 027.

# సెంటిమెంట్

"పోనీలే, జ్యోతీ! ఆహ్వానించకపోయినా వచ్చిన అతిథిని– అగౌరవించడం మంచిది కాదు, పద్ధతీగాదు... లోపలికి తీసుకు వెళ్ళు!" అని జ్యోతిని సముదాయించ బోయారు పురుషోత్తంగారు. ఈ లోపుగా పెళ్ళి పందిరి జనం అంతా అక్కడ గుమి గూడారు.

"అతిథిమాట దేవుడెరుగు!" అంటూ విరుచుకు పడింది జ్యోతి. "ఇదిగో చూడండి సుహాసినీదేవిగారూ! మీ వరదాలు, ఆశయాలూ తీర్చుకోడానికి ఇది అనువైన చోటుగాదు... మీరెవరో, మీరెంతటి వారో నాకు బాగా తెలుసు! చనిపోయిందనుకుంటున్నా..."

"జ్యోతీ! నోరు మూసుకుని లోపలికి వెళ్ళు!" అంటూ మధ్యలో విసుగ్గా కోపంతో అరిచారు పురుషోత్తంగారు.

"ఆ అమ్మాయిని మాట్లాడనివ్వండి! ఆ బంగారు పలుకులు వినాలని, ఆ ముఖాలు చూడాలని ఇంతగా తపించి పోతున్నానో– వారికేం తెల్సు? కాని, నేను నేరం చేసిన దాన్ని... మీకు, పిల్లలకూ తలవంపులు తెచ్చినదాన్ని... ఆ మాటలు పడడంలో అన్యాయమేమీ లేదు... ఇవన్నీ జరుగుతుందని తెలిసే– ఇక్కడికి వచ్చాను..." అంది సుహాసినీదేవి.

ఆమె ఎవరో జ్యోతికి తెలిసిపోయి వుంటుందని అనుమానించారు పురుషోత్తం గారు. ఆ బాధను కప్పిపుచ్చుకోడానికి ఏం చేయడానికీ తోచలేదు. ఈలోపల వియ్యాంకులవాళ్ళు, అనవసరమైన గలాభాను వారించబోయి, ముట్టు మూగిన జనాన్ని చెదరగొట్టి, సుహాసినీదేవిని మరోవేపుకు తీసుకునిపోయి, ఓ చోట కూర్చోబెట్టారు.

మిగతా పెళ్ళి తతంగమంతా జరుగుతూండగా – సుహాసినీదేవి నిస్తబ్ధంగా చూస్తూండిపోయింది. ఆమె ఎవరితోనూ మాట్లాడలేదు. ఆ విషయంలో ఎవరూ కూడా శ్రద్ధ తీసుకోలేదు.

అంతా ముగిసిన తర్వాత, సుహాసినీదేవి నూతన దంపతులను కళ్ళారాచూసి– ఆనందించింది. కాని, అక్షింతలు వేయలేదు. ఆమెనలా వేయమని ఎవరూ కూడా సూచించలేదు. ఆమెను చూసినప్పుడు లక్ష్మికి ఏదో బాంధవ్యం పెనవేసుకున్నట్టనిపించినా బయటికి కనిపించుకోలేకపోయింది.

ఆ పెళ్ళికి సుహాసినీదేవి రాకను గురించి కొందరు ఏదోవిధంగా గుసగుసలాడుకున్నారు, గాని పెళ్ళికి సంబంధించిన వియ్యంకులెవరూ దాన్నిగురించి ఏది పట్టించుకున్నట్టుగా కనిపించలేదు.

అక్కడినుండి సుహాసినీదేవి బయలుదేరబోతూ– పురుషోత్తంగారిని మూగబాధతో ఏదో ప్రార్థించింది. కాని, ఆయన చేతులు జోడించి– అపరిచిత వ్యక్తికి చేసినట్టుగా– నమస్కరించి ఊరుకున్నారు.

సుహాసినీదేవి కారులో కూర్చోబోతూండగా– జ్యోతి ఆమె దగ్గరికి పరిగెత్తుకొచ్చింది. ఆమె ముంగురులను ఆప్యాయంగా నిమిరింది సుహాసినీదేవి. గడుగ్గాయిగా వున్న ఆ గడుసుదాన్ని చేతుల్లోకి తీసుకుని, ముద్దెట్టుకోవాలనిపించింది. కాని ....

"స్వార్థంకోసం మమత, మమకారాలను విదిల్చుకుని వెళ్ళిపోయిన నా తల్లి–ఏ నాడో చనిపోయిందని నిర్ణయించుకుని, నీళ్ళు వదిలేశాను. మళ్ళీ – ఏ పరిస్థితుల్లోనూ నీ ముఖం చూపడానికి ప్రయత్నించకు ... తెలిసిందా! – ఐ హేట్ యూ!" అని కడుపు మంటను కక్కి– కారు తలుపును విసురుగా మూసింది జ్యోతి.

## కోరిక

'నేను' పువ్వుమనిషికాదు
'మానవత' పువ్వొకటి
కావాలినాకు.
నీలాకాశంలా
సువిశాల సాగరంలా
మనసున్న మనిషి
కావాలి నాకు.

– ఎస్. మునిసుందరం